# జ్వాల తెలుగు న్యూస్

# మెదక్ టుడే

RNI NO: TELTEL/2023/88524

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

18 నవంబరు 2025 | మెదక్ | పేజీలు :5 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 70


## హసీనాకు ఉరిశిక్ష

**బంగ్లాదేశ్ మాజీ ప్రధానిపై**

**'మానవాళిపై నేరాల' కేసులో**

**ఐసీటీ సంచలన తీర్పు**

**మాజీ హోంమంత్రికి కూడా మరణదండన**




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషన్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసీటీ) సంచలన తీర్పునిచ్చింది. గతేడాది దేశంలో జరిగిన అల్లర్ల సమయంలో మానవాళిపై నేరాలకు ఆమెను దోషిగా తేల్చుతూ ఉరిశిక్ష విధిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది

## మళ్లీ నితీశే సీఎం

**ఊహాగానాలకు తెరదించిన బీజేపీ చీఫ్**

**నేడు మంత్రివర్గ భేటీ**

**సీఎంగా నితీశ్ రాజీనామా**

**ప్రమాణస్వీకార వేదిక సిద్ధం**


2




ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి ఎక్కువ సీట్లు రావడం వల్ల సీఎం మార్పుపై జోరుగా సాగిన ప్రచారానికి బీజేపీ రాష్ట్ర నాయకత్వం ముగింపు పలికింది. ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ కొనసాగింపును ధ్రువీకరించడం ద్వారా కూటమి ఐక్యతకు, రాష్ట్రంలో పాలనా స్థిరత్వానికి బీజేపీ పెద్దపీట వేసినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మృత్యుతాండవం

**నిమిషాల్లో ముగిసిన యాత్రికుల జీవన ప్రయాణం**



**మదీనా సరిహద్దులో ఊహించని విషాదం**

**సౌదీ అరేబియాలో బస్సు అగ్ని ప్రమాదం**

**హైదరాబాద్‌లోని 45 మంది యాత్రికుల దుర్మరణం**

**ఒకే కుటుంబంలో 18 మంది మృతి**

**ఉమ్రా ముగించి వస్తున్నవారిని కబళించిన మంటలు**

**హైదరాబాద్ విద్యానగర్‌లో గుండెలు పగిలే రోదనలు**

**ప్రధాని నరేంద్రమోదీ,సీఎం రేవంత్ రెడ్డి, దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా**

**మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం**

**హైదరాబాద్ నవంబర్ 17:** సౌదీ అరేబియాలో జరిగిన ఒక అత్యంత విషాదకర ఘటనలో, పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన 45 మంది హైదరాబాద్ వాసులు ప్రాణాలు కోల్పోయారు. ఈ భయంకర రోడ్డు ప్రమాదం సోమవారం తెల్లవారుజామున సంభవించింది. యాత్రికులను తీసుకువెళ్తున్న బస్సు, డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. తెలంగాణ హజ్ కమిటీ ఈ మరణాలను అధికారికంగా ధృవీకరించింది.

**హృదయ విదారక దృశ్యం:** ఈ దుర్ఘటనలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, మృతుల్లో హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది సభ్యులు ఉన్నారు. కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో ఉమ్రా యాత్రకు వెళ్లిన ఆ కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, విద్యానగర్ కాలనీ శోకసంద్రంలో మునిగిపోయింది.

**ప్రమాదం జరిగిన తీరు:** యాత్రికులు మక్కాలో ప్రార్థనలు పూర్తి చేసుకుని, ప్రవక్త నగరం మదీనాకు బయలుదేరారు. మదీనా నగరానికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలో, బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న భారీ డీజిల్


మిగతా 2లో


**పైరసీ కింగ్ పిన్ రవి అరెస్ట్**

**రూ.20 కోట్ల సంపాదన, సైబర్ నేరాలకు లింక్**

**సినీ ప్రముఖుల ప్రశంసలు**

**కీలక విషయాలు బహిర్గతం చేసిన సీపీ సజ్జనార్**

## ఐబొమ్మ ఆట కతం!



ఐబొమ్మలో 21 వేల సినిమాలు విడుదలైన సినిమాలను వెంటనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్‌లలో అప్‌లోడ్ చేస్తూ.. ఎట్టకేలకు చిక్కిన ఇమ్మడి రవి కేసుకు సంబంధించిన కీలక విషయాలను, నివ్వెరపచ్చే నిజాలను పోలీసులు వెల్లడించారు.


2


## పీఏసీఎస్‌లలో లోపాలు

**సహకార సంఘాల అవకతవకలపై ఉక్కుపాదం**

**వారంలోగా పీఏసీఎస్ ఆడిట్ పూర్తి చేయండి**

**బాధ్యులపై చర్యలు, నిధుల రికవరీకి ఆదేశం**

**మంత్రి తుమ్మల**




# డిసెంబర్‌లో పల్లె పోరు

**కోర్టు ఆదేశాలనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు**

**ఎన్నికల షెడ్యూల్, బీసీ రిజర్వేషన్లు, గిగ్ వర్కర్ల చట్టం**

**రూ.3 వేల కోట్ల నిధుల కోసం వేగవంతం**

**కవి అందెశ్రీకి అత్యున్నత గౌరవం**

**కేబినెట్ తుది నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి)**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సోమవారం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకుంది. ఆర్థిక అంశాలు, సామాజిక సంక్షేమం, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన అజెండాగా ఉన్నాయి.

**స్థానిక సంస్థల ఎన్నికలు:** డిసెంబర్ 1 నుంచి 9 వరకు జరిగే ప్రజాపాలన వారోత్సవాల అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం. 15వ ఆర్థిక సంఘం నిధులు (దాదాపు రూ. 3,000 కోట్లు) కోల్పోకుండా ఉండేందుకు, మార్చిలోపు ఎన్నికలు పూర్తి చేయాలనే లక్ష్యంతో డిసెంబర్‌లోనే పోలింగ్ పూర్తి చేస్తారు. ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలు కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాతే నిర్వహించబడతాయి.




కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుందని మంత్రి ఆరోపించారు. కోర్టు వివాదాల సంగతి ఎలా ఉన్నా, పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత


మిగతా 2లో


## స్పీకర్‌కు చివరి అవకాశం

**ఫిరాయింపుల వేటుపై ఉత్కంఠ**

**స్పీకర్‌కు సుప్రీంకోర్టు తుది గడువు!**

**10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పిటిషన్లు**

**నెల రోజుల్లో తేల్చాలని ఆదేశం**

**కేటీఆర్ ధిక్కరణ పిటిషన్లు లిస్టింగ్**


2


తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తుది గడువు ఇచ్చింది.



**ఆటో అన్నల బాకీ రూ.24 వేలు వెంటనే చెల్లించండి!'**

**'బీమా రద్దు చేసి దగా చేశారు'**

**సిరిసిల్లలో 5 వేల మంది డ్రైవర్లకు రూ.5 లక్షల బీమా ప్రీమియం చెల్లిస్తా: కేటీఆర్ హామీ**

## కాంగ్రెస్ దగా ...హామీల ఉల్లంఘన



**సిరిసిల్ల టౌన్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఆటోడ్రైవర్లతో సమావేశమై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

రూ. 24 వేల బాకీ: "అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రెండేళ్లు కావస్తున్నా ఆ మాట


మిగతా 2లో


## ఓట్లు తొలగించే కుట్ర

**నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'ఓట్ చోర్' సంతకాల సేకరణ**

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలి**

**టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్**



## ఓట్లు తొలగించే కుట్ర!

**హైదరాబాద్:** తెలంగాణలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా 'సర్' అనే సాకుతో ప్రజల ఓట్లను తొలగించే ప్రమాదం పొంచి ఉన్నదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్ ఎదుట యూత్ కాంగ్రెస్ నిర్వహించిన 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలి. పారదర్శకతకు భంగం కలిగించే విధంగా జరిగే ఓట్ చోరీని అడ్డుకోవాలి." – మహేశ్‌కుమార్‌గౌడ్.

**రాహుల్ పోరాటం స్ఫూర్తి:** ఓట్ల తొలగింపు, అక్రమాలపై కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు పోరాడుతున్నాయని స్పష్టం చేశారు.

**సంతకాల సేకరణ ముమ్మరం:** ఓట్ల తొలగింపు ప్రయత్నాలను నిరసిస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి మంగళవారం నుంచి తెలంగాణవ్యాప్తంగా ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లను చైతన్యపరచడంతో పాటు, ఈ అక్రమాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని కాంగ్రెస్ యోచిస్తోంది.

## కాంగ్రెస్ దగా - హామీల ఉల్లంఘన

నిలబెట్టుకోలేదు. ఈ రెండేళ్ల పాలనలో ప్రతి ఆటో అన్నకు బాకీ పడ్డ రూ.24 వేలను ముందుగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను." సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని నమ్మించి, ఆటోడ్రైవర్లను రోడ్డున పడేసిందని ఆయన ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కల్పించిన రూ.5 లక్షల బీమా ప్రీమియంను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యం కోల్పోయారని, వారి జీవితాలను నాశనం చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి" అంటూ ఆయన సవాల్ విసిరారు.

**ఆటో అన్నలకు కేటీఆర్ భరోసా: సిరిసిల్ల నుంచే శ్రీకారం**
ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలనే ఉద్దేశంతో, సిరిసిల్ల జిల్లాలోని ఆటోడ్రైవర్ల కోసం కేటీఆర్ ఒక కీలకమైన ప్రకటన చేశారు: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 5 వేల మంది ఆటోడ్రైవర్లకు (ఆటో, సెవెన్ సీటర్స్, ట్రాలీ డ్రైవర్లు) రూ.5 లక్షల ప్రమాద బీమా ప్రీమియంను తానే చెల్లిస్తానని ప్రకటించారు. తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడితే, ప్రభుత్వానికి సిగ్గు వచ్చి, రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్లందరికీ బీమా ప్రీమియం చెల్లిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఫ్రీ బస్సుపై విమర్శలు:** తాను ఫ్రీ బస్సుకు వ్యతిరేకం కానప్పటికీ, ప్రభుత్వం బస్సుల సంఖ్య పెంచకపోవడం వల్ల మహిళలు కొట్టుకొనే పరిస్థితి నెలకొందన్నారు. మహిళలకు ఫ్రీ ఇచ్చి, పురుషులకు డబుల్, విద్యార్థులకు 25% చార్జీలు పెంచడం ఎలా 'ఫ్రీ' అవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## పీఏసీఎస్‌లలో లోపాలు

**హైదరాబాద్, నవంబర్ 17** వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మరియు ఇతర సహకార సంఘాల్లో జరిగిన అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ అంశంపై విచారణ పూర్తి చేసి, నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన మొత్తాన్ని రికవరీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో జిల్లా సహకార శాఖ అధికారులు మరియు డీసీసీబీ సీఈఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఈ విధంగా సమీక్షించారు

**వేగవంతమైన ఆడిట్:** సహకారశాఖ ఆడిటర్లు పీఏసీఎస్ సంఘాల ఆడిట్‌ను వారంలోగా పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన సహకార సంఘాల ఆడిట్‌ను జనవరిలోగా పూర్తి చేయాలని గడువు విధించారు.

**చట్టపరమైన చర్యలు:** అవకతవకలపై ఏర్పాటు చేసిన సెక్షన్ 51 ఎంక్వయిరీలు మరియు సెక్షన్ 52 పరిశీలనల చట్టం ప్రకారం బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**నిధుల రికవరీ:** దుర్వినియోగమైన ప్రభుత్వ నిధులను బాధ్యుల నుంచి తక్షణమే రికవరీ చేయాలని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు సహకార రంగంలో పారదర్శకతను పెంచేందుకు మరియు రైతులకు అందాల్సిన ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాయి.

## *108 నియోనాటల్, అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి*

**జగిత్యాల,:** జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలోని 108 నియోనాటల్ ,అంబులెన్స్ లను సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కృష్ణమూర్తి ,జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా అంబులెన్స్ లో ఉన్న ఇన్క్యూబేటర్, వెంటిలేటర్, మల్టీఛానల్ మానిటర్ తో పాటు ఇతర వైద్య పరికరాల పనితీరు, ఆక్సిజన్,అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులను,పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని వేళల అందుబాటులో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు. వారి వెంట డా.సునీల్, జిల్లా 108 సిబ్బంది చంద్రశేఖర్, కుమారస్వామి ,సాగర్,మమత ఉన్నారు

# స్పీకర్‌కు చివరి అవకాశం

తెలంగాణలో పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరడంపై దాఖలైన అనర్హత పిటిషన్ల విషయంలో సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సుప్రీంకోర్టు మరో నాలుగు వారాల గడువు (తుది గడువు) ఇచ్చింది. తదుపరి విచారణను కూడా నెల రోజులకు వాయిదా వేసింది.

గతంలో ఇచ్చిన మూడు నెలల గడువులోపు స్పీకర్ నిర్ణయం తీసుకోలేక పోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ సహా రెండు వేర్వేరు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ విఫలమైనందున, న్యాయస్థానమే జోక్యం చేసుకుని తుది నిర్ణయం వెలువరించాలని కేటీఆర్ కోరారు.

అనర్హత పిటిషన్లు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు:
బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు: దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), కాలే యాదయ్య (చెవెళ్ల), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), డాక్టర్ సంజయ్ (జగిత్యాల).

రాజకీయ కోణం: రాజీనామాలు, ఉపఎన్నికల జోష్
దానం నాగేందర్ రాజీనామా: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



త్వరలో రాజీనామా చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.
కాంగ్రెస్ ఆత్మవిశ్వాసం: ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించడంతో, ఉపఎన్నికలను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది.
ార్టీ ఫిరాయింపులపై వేటు: పశ్చిమ బెంగాల్‌తో సహా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపులపై హైకోర్టులు ఇటీవల అనర్హత వేటు వేసిన ఉదాహరణలను బట్టి, తెలంగాణలోనూ ఈ ఎమ్మెల్యేలపై వేటు పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మృత్యు తాండవం

ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే ట్యాంకర్ లీకై, క్షణాల్లోనే మంటలు బస్సుకు అంటుకున్నాయి. బస్సులో ఉన్న ప్రయాణికులు ఎవరూ బయటపడటానికి అవకాశం లేకుండా పోయింది.
మృతుల వివరాలు (45 మంది):
పురుషులు: 17, మహిళలు: 18 చిన్నారులు: 10

**తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు**
ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.
పరిహారం ప్రకటన: మృతుల కుటుంబాలకు అండగా నిలబడి, ఒక్కొక్కరికి రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించారు.
**ప్రతినిధి బృందం:** మృతుల కుటుంబాలను పరామర్శించి, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ అధికారిని సభ్యులుగా కలిగిన ప్రభుత్వ బృందం వెంటనే సౌదీ అరేబియాకు బయలుదేరింది.

**అంత్యక్రియల ఏర్పాటు:** మృతుల కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు, మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు సభ్యులను సౌదీకి తీసుకువెళ్లడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని, సౌదీ అధికారుల దర్యాప్తుకు సహకరిస్తున్నారు. ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## మళ్లీ నితీశే సీఎం.

బీహార్: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అద్భుత విజయం సాధించింది. మొత్తం 243 స్థానాలకు గానూ ఏకంగా 202 సీట్లు గెలుచుకుని తిరిగి అధికారం దక్కించుకుంది. కూటమిలో బీజేపీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినప్పటికీ, జేడీ(యూ) (85), ఎల్‌జేపీ (రామ్ విలాస్) (19), హెచ్‌ఏఎం (5), ఆర్ఎల్ఎస్‌పీ (4) స్థానాలను కైవసం చేసుకున్నాయి.

**ముఖ్యమంత్రిపై సందిగ్ధతకు తెర:** బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుచుకోవడంతో సీఎం మార్పుపై నెలకొన్న ఊహాగానాలకు బీహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్ తెరదించారు. ఎటువంటి సందేహం లేకుండా నితీశ్ కుమారే మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు ఉదయం బీజేపీ శాసనసభా పక్షం తమ నాయకుడిని ఎన్నుకున్న వెంటనే, ఎన్డీయే శాసనసభా పక్షం సమావేశమై నితీశ్‌ను సీఎంగా నియమించే ప్రక్రియను పూర్తి చేయనుంది.

**నేడే మంత్రివర్గ భేటీ, రాజీనామా:** ప్రస్తుత మంత్రిమండలి ఈరోజు ఉదయం 11.30 గంటలకు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అధ్యక్షతన చివరిసారిగా భేటీ కానుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు తీర్మానం చేసి, అనంతరం నితీశ్ కుమార్ తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు సమర్పించనున్నారు.

**ప్రమాణ స్వీకారం వేదిక సిద్ధం:** కొత్త ప్రభుత్వం ఈ నెల 20న కొలువుదీరనుంది. పాట్నాలోని చారిత్రక గాంధీ మైదాన్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరుకానున్నారు.

## హసీనాకు ఉరిశిక్ష !

బంగ్లాదేశ్ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష ఖరారైంది. గతేడాది దేశవ్యాప్తంగా జరిగిన అల్లర్ల సందర్భంగా మానవాళిపై నేరాలకు ఆమెను దోషిగా నిర్ధారిస్తూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసీటీ) సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కు సైతం కోర్టు మరణదండన విధించింది.

**న్యాయస్థానం వ్యాఖ్యలు: వ్యవస్థీకృత హత్యలు**
నిరసనకారులపై జరిగిన హింసాత్మక చర్యలకు హసీనానే ప్రధాన సూత్రధారి అని ఐసీటీ స్పష్టం చేసింది. ఆమె ప్రధాని పదవిలో ఉంటూ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం వ్యవస్థీకృత పద్ధతిలో హత్యలకు ఆదేశించారని న్యాయమూర్తులు తీవ్రంగా వ్యాఖ్యానించారు.

**నిర్దేశిత లక్ష్యం:** "తనకు వ్యతిరేకంగా ఉన్న 226 మందిని చంపాలని హసీనా తన అనుచరుడు షకీల్‌ను ఆదేశించారు."

**బలప్రయోగం ఆదేశాలు:** "ఆందోళనకారుల్ని చంపడానికి అవసరమైతే హెలికాప్టర్లను కూడా ఉపయోగించాలని భద్రతా బలగాలకు ఆమె సూచించారు."

**సాక్ష్యాల తారుమారు:** పోలీసు కాల్పుల్లో మరణించిన విద్యార్థి సంఘం నాయకుడి పోస్ట్‌మార్టం నివేదికను, ప్రభుత్వ వైద్యుడిని బెదిరించి ఏకంగా ఐదుసార్లు తారుమారు చేయించినట్లు కోర్టు విచారణలో వెల్లడైంది. తీర్పు నేపథ్యంలో దేశ రాజధానితో పాటు ఐసీటీ ప్రాంగణం చుట్టూ భద్రతా దళాలను పెద్ద సంఖ్యలో మోహరించి, భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రాసిక్యూషన్ ఆధారాలు ప్రపంచంలో ఏ న్యాయస్థానమైనా గరిష్ట శిక్ష విధించడానికి సరిపోతాయని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

## ఐబొమ్మ ఆట కతం!

**హైదరాబాద్:** తెలుగు సినీ పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగించిన ప్రముఖ పైరసీ వెబ్‌సైట్‌లు ఐబొమ్మ, బప్పం టీవీ నిర్వాహకుడు ఇమ్మడి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో, సోమవారం హైదరాబాద్‌లో సీపీ వీసీ సజ్జనార్ సినీ ప్రముఖుల సమక్షంలో సంచలన విషయాలను మీడియాకు వెల్లడించారు.
21 వేల సినిమాల 'దొంగ నిధి': రవి వద్ద 1972 నాటి చిత్రం నుంచి 2025లో విడుదలైన 'ఓజీ' వరకు దాదాపు 21 వేల చిత్రాల డేటాను హార్డ్ డిస్కుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**20 కోట్ల అక్రమ సంపాదన:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన రవి, 2019లో ఐబొమ్మను ప్రారంభించి, అక్రమ మార్గాల్లో సుమారు 20 కోట్ల వరకు సంపాదించినట్లు తేలింది.

**సైబర్ నేరాలకు గేట్‌వే:** ఉచిత సినిమాలతో యూజర్లను ఆకర్షించి, వారి డేటాను సైబర్ నేరగాళ్లకు విక్రయించాడు. అలాగే, బెట్టింగ్ యాప్‌ల (1విన్, 1ఎక్స్‌బెట్) ప్రమోషన్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జించాడు.

**విదేశీ సర్వర్ల టెక్నిక్:** కంటెంట్ బ్లాక్ అయిన వెంటనే పోర్ట్‌బ్లెయిర్ నుంచి వందలాది డొమైన్లను రిజిస్టర్ చేసి, ఆమ్‌స్టర్‌డామ్, స్విట్జర్లాండ్‌లలో సర్వర్లను నిర్వహిస్తూ నిరంతరాయంగా పైరసీని కొనసాగించాడు.

**వెబ్‌సైట్ శాశ్వత మూసివేత:** అరెస్ట్ తర్వాత, రవితోనే పోలీసులు ఐబొమ్మ వెబ్‌సైట్‌లో "మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపివేశాం" అంటూ పోస్ట్ పెట్టించి, వెబ్‌సైట్‌ను క్లోజ్ చేసినట్లు సమాచారం. ఈ విలేకరుల సమావేశంలో చిరంజీవి, నాగార్జున, రాజమౌళి వంటి ప్రముఖులు పాల్గొని, సినీ పరిశ్రమకు ఊరటనిచ్చిన పోలీసులను ప్రశంసించారు.

## డిసెంబర్‌లో పల్లె పోరు

గిగ్ వర్కర్ల బిల్లుకు కేబినెట్ ఆమోదం. ఈ బిల్లు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమాన్ని నిర్దేశిస్తుంది. 'జయజయహే తెలంగాణ' గీతం రచయిత అందెశ్రీ అంత్యక్రియలు జరిగిన చోట స్మృతివనం ఏర్పాటు. పాఠ్యపుస్తకం మొదటి పేజీలో ఈ రాష్ట్ర గీతాన్ని ముద్రించాలని నిర్ణయం. అందెశ్రీ కుమారుడు దత్తసాయికి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం కేటాయింపు.

**పారిశ్రామిక విధానాలు:** హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీకి ఆమోదం. ఓఆర్ఆర్ లోపల ఉన్న పారిశ్రామిక భూమిని మల్టీ యూజ్ జోన్స్‌గా మార్చేందుకు నిర్ణయం.
ఎస్ఆర్ఎస్‌పీ స్టేజ్-2కు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టాలని కేబినెట్



ఆమోదం.

**సౌదీ ప్రమాదం పరిహారం:** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తారు. మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలో ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపించి, మత సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# మెదక్ లో ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి

## శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకి శంకుస్థాపన భూమి సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణభూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన జరిపారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ: "ప్రభుత్వ ప్రాధినిధ్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారూ . ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, ఎంసీఏ హెచ్ ఓ డి రాజశ్రీ, వివిధ,ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలన కోసమే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
పారదర్శక పాలన కోసం ప్రజావాణి కార్యక్రమాన్నీ నిహస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యాలయానికి జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు వచ్చి నేరుగా దరఖాస్తులు సమర్పించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 76 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అందులో భూ భారతి 36,ఇందిరమ్మ ఇండ్లు8,పింఛన్లు7, ఇతర 25 ,తో మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.స్వీకరించిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కౌమార దశ పిల్లల ప్రవర్తన మార్పు పై ప్రత్యేక కౌన్సిలింగ్ పై నెలరోజుల స్పెషల్ డ్రైవ్

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు ( 14 నవంబర్ నుంచి...14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం , వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో 09 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,



మెదక్ నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లా నాలుదిశల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ కి వివరించారు. మొత్తం 09 ఫిర్యాదులను ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు, పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తగిన సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి జోక్యం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధమైన మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రతను కాపాడటం, వారితో మరింత దగ్గరగా ఉండటం మా ప్రధాన బాధ్యతని అన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతమైన పరిష్కారం అందిస్తున్నామని తెలిపారు.

# ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన అలేఖ్యకు ఘన సన్మానం..

మెదక్,నవంబర్17,మెదక్ టుడే న్యూస్:
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం దంతన్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం విమల ఆంజనేయులు ప్రథమ పుత్రిక పద్మశాలి ముద్దుబిడ్డ అలేఖ్య ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. ఈసందర్భంగా ఆమెను మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి బిడ్డలు రాబోయే కాలంలో ఐఏఎస్ లు,ఐ పిఎస్ లు కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు,దంతాల పల్లి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు గజేంద్రుల నర్సింలు,ఉపాధ్యక్షులు గడ్డం రవి, తదితరులు పాల్గొన్నారు.



# ముద్దుల్వాయి మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్ తండ్రి గుండారం. రామచంద్ర గౌడ్ కు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఘన నివాళి.



హవేలీ ఘన్పూర్ మండలం నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి హవెలిఘనపూర్ మండలం మద్దుల్వాయి మాజీ సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ తండ్రి గుండారం. రామచంద్ర గౌడ్ ఆదివారం మరణించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సోమవారం ముత్తాయికోట గ్రామానికి చేరుకొని రామచంద్ర గౌడ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్ పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు.రామచంద్ర గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కో కన్వీనర్ గడ్డమీద.కృష్ణ గౌడ్,మాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ శివ, నాయకులు ఫాజిల్, సోహెల్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కులను అందచేసిన చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్



చేగుంట నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుమలి కృష్ణ మూర్తి భార్యకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 60,000/-,60,000/- వేల రూపాయల రెండు సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ లబ్ది దారులకి సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట సీనియర్ నాయకులు మంచికట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాము తనిఖీ

జగిత్యాల, జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్.ప్రతినెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## సౌదీ ఘటన మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం తెలంగాణ మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్సౌదీ ఆరేబియాలో మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైన దుర్ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. మంత్రిశ్రీ మహమ్మద్ అజారుద్దీన్ నేతృత్వంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన ఒక అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీ అరేబియాకు పంపించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు మృతదేహాలకు మత సంప్రదాయాల ప్రకారం అక్కడే అంత్యక్రియలు చేయాలని, అందుకోసం బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ అరేబియా తీసుకెళ్లడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.ఈ ఘటనపై ఎప్పటికప్పుడు వివరాలు, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ కుటుంబీకులు, బంధువులకు సమాచారం కోసం సచివాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు.కంట్రోల్ రూమ్ నంబర్లు:+91 79979 59754, +91 99129 19545

## హైదరాబాద్ షూటర్ ధనుష్ శ్రీకాంత్కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్జపాన్లో జరుగుతున్న డెఫ్లింపిక్స్ (బధిర) స్పోర్ట్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి దేశ కీర్తిని చాటిన హైదరాబాద్ షూటర్ ధనుష్ శ్రీకాంత్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సంకల్పం ఉంటే వైకల్యం అడ్డురాదని ధనుష్ నిరూపించి యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు.స్వర్ణ పతకం సాధించడమే కాకుండా 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో సరికొత్త ప్రపంచ రికార్డును సృష్టించిన ధనుష్ శ్రీకాంత్, భవిష్యత్తులో మరిన్ని రికార్డులను సాధించాలని, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని చెప్పారు.

## పత్తి కొనుగోళ్లపై ప్రభుత్వాల నిర్లక్ష్యం.. మార్కెట్ యార్డుల్లో రైతుల పడిగాపులు

హైదరాబాద్: పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్దతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.



## సంయుక్త బృందాల ఆధ్వర్యంలో రైతుల క్షేత్రాల సందర్శన

చేగుంట నవంబర్ 17 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన విత్తనాలను అభివృద్ధి చేసే క్రమంలో వరి పంట ఆశించినంత దిగుబడి లేదు అని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,తెలంగాణ విత్తనాలు అభివృద్ధి సంస్థ తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ ఆధ్వర్యంలో కమిటీగా రూపొందించి ఈ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఈ గ్రామ శివారులో వివిధ రైతులకు సంబంధించిన వరి పంటను పరిశీలించడం జరిగింది. పంట వివిధ దశలో ఆశించిన చీడపీడలు పంట యొక్క పెరుగుదల వరిలో వచ్చే పిలకలు సంఖ్య పంట యొక్క అభివృద్ధిలో కీలక దశలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ్ కుమార్, తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కే. రాహుల్ విశ్వకర్మ, డా. ఎ. నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, తెలంగాణ విత్తన సేంద్రియ ధ్రువీకరణ సంస్థ సహాయ సంచాలకులు ఎం. శివకుమార్, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, వ్యవసాయ అధికారి రాజనారాయణ, వ్యవసాయ టెక్నికల్ అధికారి వందన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్యశాల భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్..

పాపన్నపేట,నవంబర్,17, మెదక్ టుడే న్యూస్:
మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలుఅందాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో పాపన్నపేట మండలం చికోడు గ్రామంలో ,20 లక్షల నాగ్సన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగానిర్మాణం పూర్తి చేసుకున్న 02 పశువైద్యశాల భవనాలు సోమవారంప్రారంభించారు. నియోజకవర్గంలో పశు వైద్య భవనాలను నిర్మించడంతోపాటు అన్ని వసతులు కల్పించి పశుపక్షాదులకు డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య,పంచాయతీరాజ్ డి.ఇ పాండురంగారావు, ఎంపీడీవో విష్ణువర్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి,గోవింద నాయక్,ఆకుల శ్రీనివాస్,గౌస్,శ్రీకాంత్ అప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



## పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి.

### బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల ఎల్ఓసి కాపీనీ అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్..

### ఆపధకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కు కృతజ్ఞతలు తెలిపిన మస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు..

పాపన్నపేట,నవంబర్,17,మెదక్ టుడే న్యూస్:
మెదక్ లో సోమవారం పాపన్నపేట మండలం పరిధిలోని యూసుఫ్ పేట గ్రామానికి చెందిన మాస్కారి లక్ష్మయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,50,000 (2లక్షల 50 వేల రూపాయలు) ఎల్ఓసి కాపీనీ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం మాస్కారి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు,ఎల్ ఓ సి,కాపీనీ అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.నా మెదక్ నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాస్కార్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రో హిత్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, గోవింద నాయక్, శ్రీకాంత్ అప్ప,ఆకుల శ్రీనివాస్,గౌస్,రాజశేఖర్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నేతల మీద కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టుడు మానుకోవాలి.

### మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి.

మెదక్ నవంబర్ 17మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పైన ఒక వ్యక్తి పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తప్పుడు కేసు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు నాయకులతో కలసి సోమవారం మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తప్పుడు కేసు నమోదు చేయడం విషయంలో పూర్తి విచారణ జరిపి కేసు కొట్టివేయాలని కోరారు. సంఘటననే జరగనప్పుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలా ఎఫ్ఐఆర్ ఫైల్ చేస్తారని డిఎస్పిని ప్రశ్నించారు. ఇదేవిధంగా అధికార పార్టీ నేతలు ఇలాంటి కేసులు పెట్టుకుంటా పోతే ఉపేక్షేది లేదని, పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ పై గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలి, కానీ ఆ గౌరవాన్ని తగ్గించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తకు, నాయకులకు అందరికీ అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేల నేతలు ఇలాంటి తప్పుడు పెట్టడం, రాత్రిపూట ప్రతిపక్ష నాయకుల ఇండ్ల పైకి పోలీసులను పంపడం అరెస్టులు చేస్తామనడం, బెదిరింపులకు గురి చేయడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతిపక్ష నాయకుల పైన కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మెదక్ అభివృద్ధిపై పెట్టాలని విమర్శించారు.






మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
మంగళవారం 18-11-2025

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**రాయచోటి,** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ప్రజలసమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు.పట్టణంలోనే కలెక్టర్ సభా ప్రాంగణంలో రైతు సంఘం నాయకులు మరియు మామిడిపండ్ల పరిశ్రమ యజమానులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు ఎంపీ దుగ్గమల్ల ప్రసాద్ రావు గారు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తో కలిసి చర్చలలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మామిడి పండ్ల రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు..అలాగే మామిడి కాయలు పరిశ్రమలకు తెచ్చే రైతుల కోసం పరిశ్రమలలో రోడ్లు వీధిలైట్లు మరియు కనీస వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు...ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి మండిపల్లి జిల్లా కలెక్టర్,ఎస్పీ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో జిల్లాలోని మామిడి రైతు సంఘం నాయకులు మరియు పరిశ్రమల యజమానులు పాల్గొని, రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు..హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, హరితమ్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఈవో డివి రమణా రెడ్డి లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేసి అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులందరికీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు అన్నదానం (బిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, చెడును మనలోనించి పారతోలేందుకు కఠినమైన మాల ధారణ ధరించి దీక్ష చేయడం గొప్ప విషయమన్నారు. మణికంఠ స్వామి దీక్ష ధరించిన వారు స్వామివారి దర్శనము అనంతరం తిరుగు ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకొని క్షేమంగా ఇండ్లకు చేరుకోవాలని ఆయన అయ్యప్ప స్వాములకు సూచించారు.భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా గౌరవనీయులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మరియు వారి సతీమణి శ్రీమతి మండిపల్లి హరితమ్మ గారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ డివి రమణారెడ్డి స్వాగతం పలికినారు. తదనానంతరము స్వామివారికి, అమ్మవారికి జమ్మి వృక్షానికి దేవస్థానం అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉన్నారు. వారికి దేవస్థానం అర్చక స్వాములు, ఆలయ కార్యనిర్వాహణాధికారి డివి రమణారెడ్డి స్వామి వారి పట్టు వస్త్రాలతో సన్మానించి అర్చక స్వాములు వేదమంత్రాలు ఉచ్చరణతో వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ఉండాలని అర్చక స్వాములు దీవించి ఉన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మరియు కార్యనిర్వాహణాధికారి డి వి రమణారెడ్డి తెలియజేశారు .పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో తుమ్మల కృష్ణప్ప నాయుడు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మరియు పట్టణం లోనే పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముక్కెళ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం

**తుగ్గలి:** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధం కావడంతో వాటిని అడ్డుకునేందుకు వైఎస్ఆర్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు ముక్కెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న రచ్చబండ,కోటి సంతకాల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వస్తున్నట్లు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డిలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వారు తెలియజేశారు. కావున మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల :**
కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మరియు మండలనికి చెందిన లబ్ధిదారులకు మొత్తం ?7,98,000/- (ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయల) విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ గారు మాట్లాడుతూ కే.సీ.ఆర్ సంకల్పంతో తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు ఈరోజు ప్రతి ఇంటికీ చేరినాయన్నారు.కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చే పథకాలను ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తుచేశారు.మాత-శిశు మరణాలను తగ్గించడానికి పౌష్టికాహారకిట్లు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు. ఆ పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వం నిలిపివేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందింది బీఆర్ఎస్ పాలన వల్లేనని గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ జీడీపీ దేశంలో అగ్రస్థానానికి చేరిందని, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపింది కే.సీ.ఆర్ నాయకత్వమేనని అన్నారు.తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన



రెసిడెన్షియల్ స్కూళ్లు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 200 మైనారిటీ గురుకులాలు బీఆర్ఎస్ హయాంలోనే స్థాపించబడ్డాయని చెప్పారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఘనవిజయంతో గెలిపించి, కే.సీ.ఆర్ గారి సంక్షేమ పాలనను తిరిగి తీసుకురావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు.కే.సీ.ఆర్ దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సంక్షేమంపై చూపిన కట్టుబాటు గురించి ఎమ్మెల్యే వివరించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, పయిమ్, సజ్జు, భాస్కర్ రెడ్డి, సురేందర్, సత్యం, అంజయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గీత రచయిత కవి అందెశ్రీ సంతాప సభను ఘనంగా నిర్వహిద్దాం

**దళితులు, కవులు, కళాకారులు, ప్రజాసంఘాలందరూ ఒకే వేదికపైకి రావాలి**

**అందెశ్రీ అంత్యక్రియలు కవులుకళాకారులకు సీఎం ఇస్తున్న గౌరవానికి నిదర్శనం**

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి, నవంబర్ 17** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ సంతాప సభను "రాష్ట్ర గౌరవానికి తగ్గట్టు? తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం మంత్రి నివాసంలో కవులు, కళాకారులు, దళిత సంఘాలు, ప్రజా సంస్థలు, ఉద్యోగ సంఘాలతో కలిసి ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ"సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచిన నాయకుడని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణ నిర్ణయం నుంచి కళాకారులకు అధిక గౌరవం దక్కేలా తీసుకున్న చర్యల వరకూ? సీఎం రేవంత్ రెడ్డి దళిత?బహుజన వర్గాల పక్షాన నిలిచిన నాయకుడని మంత్రి గుర్తుచేశారు. సీఎంకు కృతజ్ఞతగా, దళిత ఐక్యత సందేశంగా అందెశ్రీ సంతాప సభను విజయవంతం చేద్దాం అని అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దళితులు ఒక్కటై విజయాన్ని సాధించినట్లు? ఈ సభలో కూడా సమజం ఒకే తాటిపైకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. "కవులు?కళాకారులకు ఇంత గౌరవం ఇచ్చిన సీఎం ఇప్పటివరకు లేరు అని ఋూ.అందెశ్రీ అంత్యక్రియల్లో సీఎం స్వయంగా పాల్గొనడం? కళాకారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న గౌరవానికి ప్రత్యక్ష ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. ఈ అంతక్రియల్లో పాల్గొనడం నాకు అదృష్టం, భాగ్యం"గా భావిస్తున్ననని చెప్పారు.ముఖ్యమంత్రి సమక్షంలో ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో అదృష్టం అని మంత్రి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీతమే కాదు? తెలంగాణ స్ఫూర్తి, తెలంగాణ గౌరవం అందెశ్రీ రచనల్లో ఉందని,అందెశ్రీ రచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు అని మంత్రి పేర్కొన్నారు.సంతాప సభను సాంస్కృతిక?సామాజిక ఘట్టంగా? ప్రజలు, కవులు, కళాకారులు, విద్యార్థులు, సంఘాలు అందరూ పాల్గొనే వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు.అందెశ్రీ సేవలను ప్రతిబింబించే కవిసమ్మేళనం, సాంస్కృతిక నివాళులు, జానపద?ప్రజా కళారూపాల కార్యక్రమాలు,అన్ని సంఘాలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటుదళిత ఐక్యత ? తెలంగాణ స్ఫూర్తి ? కళాకారుల గౌరవం అనే మూడు ప్రధాన థీమ్స్ చుట్టూ సభ రూపకల్పన చేశారన్నారు.ఈ సమావేశంలో ప్రొఫెసర్ కాశీం (ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్),ప్రొఫెసర్ విద్యాసాగర్ (వ్యవసాయ విశ్వవిద్యాలయం),టీఎంఆర్పీఎస్ నేతలు మేడి పాపయ్య, ఇటుక రాజు, రమేష్, సతీష్ మాదిగ,జెన్కో మేడి రమేష్, సంగీతం రాజలింగం, అరెపల్లి రాజేందర్, మోహన్, చింతా బాబు, మంచాల యాదగిరి, గంట సుదర్శన్,అందె రుక్కమ్మ, ముంజగాల విజయ్ కుమార్, మల్లెపోగు శ్రీనివాస్, జీడి నరసింహ,ఐఎన్టీయూసీ శివ, భీమ్, రవికిరణ్, శివ, లాజర్, సుగుణమ్మ, యోసేపు, యాదగిరి, శంకర్,ఓయూ రీసెర్చ్ స్కాలర్ పాల్వాయి నాగేష్ తదితరులు సూచనలు తెలియజేశారు. ఈ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకుల సూచనల మేరకు సభ కార్యాచరణ ప్రణాళికను మంత్రి ఆమోదించారు.ు.

## హైదరాబాద్ పోలీసులకు ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ అభినందనలు

**అమరావతి నవంబర్ 17** ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ హైదరాబాద్ పోలీసులకు అభినందనలు తెలిపారు. పైరసీ ముఠాను అరెస్టు చేసిన సజ్జనార్ , పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పైరసీ ముఠాల వల్ల సినీ పరిశ్రమ తీవ్రంగా నష్టపోతుందని అన్నారు . ఐబొమ్మ , బెప్పం వెబ్‌సైట్లు మూసివేయించడం స్వాగతించదగ్గ పరిణామని పేర్కొన్నారు. హైదరాబద్ సైబర్‌క్రైమ్ పోలీసుల ఆపరేషన్ విజయవంతమైందని వెల్లడించారు. సజ్జనార్‌చర్యలు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని తెలిపారు.పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు నష్టం చేస్తున్న నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనర్ సోమవారం వెల్లడించారు. ఇమ్మడి రవి పై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు మీడియా సమావేశంలో చెప్పారు. పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సినీపెద్దలు చిరంజీవి, నాగార్జున, దిల్‌రాజు, సురేశ్ బాబుతో పాటు దర్శకుడు రాజమౌళి సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. 'పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి రెండు రకాలుగా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా చిత్రపరిశ్రమకు కోట్ల నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశాడని తెలిపారు. దీంతో చాలా మంది డబ్బు, ప్రాణాలు కోల్పోయారు.ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించాడని తెలిపారు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. సైట్‌ను సందర్శించిన వారి డేటా మొత్తం రవి వద్ద ఉంది. ప్రజల డాటాను సైబర్ నేరాల ముఠాలకు అమ్ముకున్నారు. డేటా చోరీ జరగడం వల్ల ప్రజలకు కూడా వేల కోట్ల నష్టం జరిగింది. రవి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఇమ్మడి రవి స్వస్థలం విశాఖపట్నం..

ఇమ్మడి రవి స్వస్థలం విశాఖపట్నం. బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారని వివరించారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ నేవీ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019 నుంచి ఐబొమ్మ వెబ్‌సైట్‌ను నడుపుతున్నాడు. 21 వేల సినిమాలు పైరసీ చేశాడని వెల్లడించారు.అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్ నుంచి సర్వర్లు నడుపుతున్నాడు. 110 డొమైన్లను రవి ముఠా కొనుగోలు చేసింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.
medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..